



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
ఫిబ్రవరి 23, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# కుప్పకూలిన సొరంగం



శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో ప్రమాదం

నీటి ఊట పెరగడంతో కాంక్రీట్ సెగ్మెంట్లు ఊడిపోయి.. భారీ శబ్దంతో కూలిపడిన పైకప్పు

50 మంది కార్మికులు సురక్షితంగా బయటకు.. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు లోపలే..

హుటాహుటిన సహాయక చర్యలు.. శిథిలాలు, బురదతో తీవ్ర ఇబ్బంది

టన్నెల్‌లో నీటిని, బురదను తొలగిస్తున్నామన్న మంత్రి ఉత్తమ్

ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. ఉన్నత స్థాయి సమీక్ష.. సహాయక చర్యలు వేగిరం చేయాలని ఆదేశం

సీఎంకు మోదీ ఫోన్.. ప్రమాదంపై ఆరా

నాగర్‌కర్నూల్/ హైదరాబాద్: శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం సొరంగం పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలడంలో 8 మంది లోపలే చిక్కుకుపోయారు. అందులో ఇద్దరు ఇంజనీర్లు, మరో ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారు. వారిని కాపాడేందుకు అధికారులు హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. కానీ బాధితులు సొరంగంలో 14 కిలోమీటర్ల లోపల శిథిలాలు, బురదలో చిక్కుకుపోవడంతో బయటికి తీసుకురావడం కష్టంగా మారింది. ఘటన విషయం తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు టన్నెల్ వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మరోవైపు సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఫోన్ చేసి ప్రమాదంపై ఆరా తీశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

**ఇటీవలే పనులు పునః ప్రారంభమై...**

శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలను తరలించే 'ఎస్ఎల్‌బీసీ' ప్రాజెక్టులో భాగంగా భారీ సొరంగం నిర్మిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వైపు (టన్నెల్ ఇన్‌లెట్) నుంచి టీబీఎం (టన్నెల్ బోరింగ్ మెషీన్)తో ఈ తవ్వకం కొనసాగుతోంది. కొంతకాలం కింద టీబీఎం బేరింగ్ చెడిపోగా పనులు నిలిచిపోయాయి. ఇటీవలే అమెరికా నుంచి పరికరాలు తెప్పించి మరమ్మతు చేశారు. నాలుగైదు రోజుల కిందే పనులను పునః ప్రారంభించారు. ప్రస్తుతం సొరంగం లోపల 14వ కిలోమీటర్ వద్ద పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం టన్నెల్ ఇన్‌లెట్ నుంచి 14 కిలోమీటర్ పాయింట్ వద్దకు ప్రాజెక్టు ఇంజనీర్లు, మెషీన్ ఆపరేటర్లు, కార్మికులు చేరుకున్నారు.

**నీటి ఊట పెరిగి.. కాంక్రీట్ సెగ్మెంట్ ఊడిపోయి..**

ఉదయం 8.30 గంటల సమయంలో టన్నెల్‌లో నీటి ఊట పెరిగింది. దీనితో మట్టి వదులుగా మారి.. సొరంగం గోడలకు రక్షణగా లేర్పాటు చేసిన రాక్‌బోల్ట్, కాంక్రీట్ సెగ్మెంట్లు ఊడిపోయాయి. పైకప్పు నుంచి మట్టి, రాళ్లు కుప్పకూలాయి. ఒక్కసారిగా భారీ శబ్ధం వినిపించడంతో.. టీబీఎం మెషీన్‌కు ఇవతలి వైపున్న 50 మంది వరకు కార్మికులు సొరంగం నుంచి బయటికి పరుగులు తీశారు. మెషీన్‌కు అవతలి వైపున్న 8 మంది

(మిగతా 2వ పేజీలో)

# బీసీలపై పెద్ద కుట్ర

## బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ ఫైర్



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తా.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ బీసీ నేతలదేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన బీసీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "తప్పు తప్పు అంటూ బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారం చేస్తున్నాయి.. ఎక్కడ తప్పు జరిగిందో చూపించాలంటూ ఆ పార్టీ నేతలకు సవాల్ విసిరారు. "రాష్ట్ర పార్టీ నేతలకు బీసీ కులగణనపై అవగాహన చేసుకోవాలి. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు. బీసీలు మౌనంగా ఉంటే మీకే నష్టం. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశాం" అని రేవంత్ చెప్పారు. "కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించుకున్నారు. కానీ మేము అలా చేయలేదు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశాం. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే. ఎస్సీల్లో 56 కులాలు ఉంటే 86 కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారు. మేము చేసిన సర్వేను కొందరు

(మిగతా 2వ పేజీలో)

# ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... జగన్ హాజరయ్యే అవకాశం!

మరో రెండ్రోజుల్లో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

జగన్, ఇతర వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం

అసెంబ్లీకి ఒకరోజు వచ్చి వెళ్లిపోయే ఆలోచనలో జగన్, ఇతర వైసీపీ ఎమ్మెల్యేలు





# అట్లాస్ నివేదిక ఇచ్చిన భట్టికి ధన్యవాదాలు

::: రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు



# సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా: కిషన్‌రెడ్డి

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు మద్దతు ప్రకటించిన జనసేన

ఒకే మాట మీద నిలవాలని పార్టీ శ్రేణులకు సూచన



శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పాకాలపాటి రఘువర్మకు మద్దతు ఇస్తున్నట్టు జనసేన పార్టీ హైకమాండ్ నేడు ప్రకటించింది. ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)



# ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా ఆర్బీఐ మాజీ గవర్నర్

# రాష్ట్ర బీసీ జర్నలిస్టు ఫోరం అడ హక్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బద్దుల శ్రీధర్ యాదవ్‌కు ఘన సన్మానం







హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర బీసీ జర్నలిస్టు ఫోరం ఆడ హాక్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు బద్దుల శ్రీధర్ యాదవ్ ను ఎల్బీనగర్ నేచర్ నివాస్ డెవలపర్స్ ప్రధాన కార్యాలయంలో మాజీ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి, యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, రమేష్ చారి తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

### మాజీ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి

75 సంవత్సరాలు దాటినప్పటికీను బీసీ కులాలు సామాజిక వివక్షకు గురవుతూనే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో బీసీ ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మించాల్సిన అవశ్యకత ఎంతో ఉందన్నారు. దానికోసం బిసి జర్నలిస్టుగా బద్దుల శ్రీధర్ యాదవ్ ఎంతో కీలక పాత్ర పోషించాల్సి వస్తుందని అన్నారు. బీసీ జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావాలని తెలిపారు. బీసీ కుల వృత్తుల వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేయాలని అన్నారు

### యాదాద్రి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్

35 సంవత్సరాలుగా గౌరవప్రదమైన జర్నలిజం హోదాలో ఉంటూ నిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజల అవసరాలను ప్రభుత్వ విధానాలకు అనుసంధానం చేసే జర్నలిస్టుగా, ప్రజలకు. ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారం కొరకు కృషిచేసిన బద్దుల శ్రీధర్ యాదవ్ నేడు రాష్ట్ర బీసీ జర్నలిస్టు ఫోరం అడహాక్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు బీసీ సామాజిక వర్గానికి ఎంతో బలం చేకూరిందని అన్నారు బీసీ కుల వృత్తుల సమస్యలపై గళం ఎత్తే నాయకుడు మనకొచ్చాడని స్పష్టంగా తెలుస్తుందని అన్నారు

### నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ మాట్లాడుతూ

బద్దుల శ్రీధర్ యాదవ్ గతంలోనే బీసీల కొరకు, బీసీ సమాజం ఐక్యత కొరకు. బీసీ రాజ్యాధికార సాధన సమితి ఏర్పాటు చేసి, నాడు బీసీల్లో ఐక్యతను తీసుకురావడానికి అనేక కృషి చేశాడని అన్నారు, రాష్ట్ర బీసీ జర్నలిస్టు ఫోరం అడ హక్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు గర్విస్తున్నామని అన్నారు. బీసీ కులవృత్తుల, బీసీ సంబాండవర్గాల, ఐక్యతకు కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు

### బద్దుల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర బీసీ జర్నలిస్ట్ ఫోరం ఆడహాక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా నన్ను సత్కరించిన మిత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ... అన్ని రంగాలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కోసం బీసీ జర్నలిస్టు ఫోరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన కుల గణనలో బీసీల జనాభా సంఖ్యను కేవలం 42 శాతానికే పరిమితం చేయడమంటే, బీసీల పట్ల వివక్ష చూపడమేనని విమర్శించారు. రాష్ట్రంలో బీసీ జనాభా 56 శాతానికి పైగా ఉంటుంది, బీసీ జన గణనలో తప్పుడు లెక్కలను పక్కకు పెట్టి, సరైన బీసీ జనాభాను లెక్కించాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో బీసీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి బీసీ జర్నలిస్టు ఫోరం కృషి చేస్తుందన్నారు. మండల, జిల్లాస్థాయిలో పనిచేసే బీసీ జర్నలిస్టులందరినీ ఏకం చేసి ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సాధన కోసం పోరాటం చేస్తుందని బద్దుల శ్రీధర్ యాదవ్ తెలిపారు.



## ఈనెల 25న వలిగొండలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

భూదాన్ పోచంపల్లి , ఫిబ్రవరి 22(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): ఈనెల 25న వలిగొండలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ మండల స్థాయి నాయకత్వం పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణ పరిధిలోని నారాయణగిరిలో సిపిఎం శాఖ సమావేశం జరుగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము కన్నా మేము అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా అదనంగా పెంచి ఇస్తామని చెప్పి అమలు చేయడంలో సంవత్సరం గడిచిన అందరికీ చేయలేకపోయారని ఇంకా 40% రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కూడా అందరికీ రాలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ రైతు భరోసా రైతులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వలిగొండలో నిర్వహిస్తున్న జిల్లా విస్తృత స్థాయి సమావేశం మార్చి మాసంలో రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోవు పోరాటాల గురించి, ఏప్రిల్ మాసంలో నిర్వహిస్తున్న సిపిఎం ఇండియా మహాసభలో రూపొందించబోవు కర్తవ్యాలను కూడా ఈ సమావేశంలో చర్చిస్తామని తెలియజేశారు. ఈ విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు గార్లు హాజరవుతున్నారని తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ , శాఖ కార్యదర్శి గూడూరు రాంరెడ్డి, సభ్యులు గూడూరు జంగారెడ్డి, గూడూరు కృష్ణారెడ్డి, సామల సత్తిరెడ్డి, కర్ణపు నారాయణ, గూడూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జీఎస్ఐలో రిజర్వేషన్ రోస్టర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

### జీఎస్ఐ ఏడీజీ, హెచ్ఓడీ సూరజ్ దోమజీ ఫతభాజే, మధిర సత్యనారాయణ

### రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణకు ఘన సన్మానం

ఎల్బీనగర్,22 ఫిబ్రవరి : జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ)లో రిజర్వేషన్ రోస్టర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి ఆల్ ఇండియా జీఎస్ఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నాగోల్ బండ్లగూడ జీఎస్ఐలోని ప్రత్యేక సమావేశ మందిరం మల్టీపర్పస్ సమావేశ మందిరంలో నిర్వహించిన రీజినల్ సమావేశానికి జీఎస్ఐ ఏడీజీ, హెచ్ఓడీ సూరజ్ దోమజీ ఫతభాజే, మధిర సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సూరజ్ దోమజీ ఫతభాజే మాట్లాడుతూ...... రీజినల్ సమావేశం విజయవంతం కావాలంటే నూతన కమిటీ వేయాలని ఆయన సూచించారు. అనంతరం రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ మాట్లాడుతూ...... తమ హక్కులు సాధించడానికి అందరు ఐక్యంగా ఉండాలని అన్నారు. జీఎస్ఐలో రిజర్వేషన్ రోస్టర్లను సక్రమంగా నిర్వహించటానికి కృషి చేయాలనీ, ఎప్పటీ కప్పుడు సమీక్షించాలని ఆయన సూచించారు. అదేవిధంగా జీఎస్ఐలోని ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని మధుర సత్యనారాయణ తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ స్ఫూర్తిదాయక సేవా భావాన్ని ప్రతి ఒక్కరు అభినందించారు. అనంతరం రీజినల్ సెక్రటరీ మధిర సత్యనారాయణ, కుటుంబ సభ్యులను ఘనంగా శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆదర్ల మహేష్, ప్రతినిధులు బి.లింగ్య, జె.రాజశేఖర్, అర్.అరుంకుమార్, బి.ఆనంద్ కుమార్, ఈ.చంద్రయ్య, ఎం.చెక్రెశ్వర్, ఏ.శివశంకర్, డి.దయానంద్, జి.యాదగిరి, అధికారులు ఎస్.ఎన్ పాత్ర, ఎస్.తారకేశ్వర్ అధిక సంఖ్యలో మహిళలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడల యషీల్ గౌడ్

భువనగిరి, ఫిబ్రవరి 22(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువ సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జడల యశీల్ గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక ఏర్పాట్లు పరిశీలిస్తున రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రేపు జరగనున్న దివ్య విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సంప్రోక్షణ మహోత్సవం నేపథ్యంలో ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ సమీక్షించారు. ఉదయం సంప్రోక్షణ నిర్వహించిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీ సుదర్శన దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రేపటి కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారితో పాటు ప్రభుత్వ పెద్దలు, అధికారులు మరియు సామాన్య భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉండడం వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పలు భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. భారీ సంఖ్యలో వచ్చే వాహనాల పార్కింగుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

మిర్యాలగూడ ఫిబ్రవరి 22:- (వార్త మిర్రర్) : గత 3 రోజులుగా ఎన్వీఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 14, 17 కబడ్డీ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ కబడ్డీ పోటీలు శస్త్ర స్కూల్, చైతన్య స్కూల్ రెండు స్కూల్ మధ్య జరిగాయి. ఫైనల్ ఆటలకు ముఖ్య అతిథి ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మ్యాచ్ తిలకించారు. అనంతరం ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు స్నేహ భవాని పెంపొందిస్తాయన్నారు. నేటి యువతరం సెల్ఫోన్లో మునుగుతూ శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగించే పనులకు దూరమవుతున్నారని , సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ స్నేహభావాన్ని పెంపొందించి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యం చదువులతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. ఫైనల్ అనంతరం ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి అండర్ - 14 విన్నర్ కప్ బహుమతి శస్త్ర స్కూల్ అండర్ - 17 మొదటి బహుమతి, రెండో బహుమతి హౌజింగ్ బోర్డు చైతన్య స్కూల్లకు, మొదటి బహుమతి రూ.10వేలు నగదు కప్పు, రెండో బహుమతి రూ.6వేలు కప్పు అందజేశారు. బెస్ట్ రైడర్ గా గౌతం సాయి చైతన్య స్కూల్, బెస్ట్ డిఫెండర్ లోకేష్, శస్త్ర స్కూల్ వారిద్దరికీ షిల్డు, నగదు బహుమతి అందజేశారు. 14,.15, 17 వార్డు కౌన్సిలర్స్ రామకృష్ణ, రుణాల్రెడ్డి, రవినాయక్, శస్త్ర స్కూల్ చైతన్య స్కూల్స్ కరస్పాండెంట్స్ నర్సిరెడ్డి ,శ్రీధర్ రెడ్డి, శరత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగునాయక్, క్లియో గ్రౌండ్ చైర్మన్ రామకృష్ణ, గుడిపాటికృష్ణ,దాసరి భీమేష్, ఆర్గనైజర్స్ భాను ప్రకాష్, రాఘవ, నవీన్, సాయి, వేణు, రామకృష్ణ, సన్నీ, ఉపేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా: కిషన్‌రెడ్డి



నిజామాబాద్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తామని.. సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హామీలు అమలుకు ప్రణాళిక, కార్యాచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధమన్నారు. ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు. చర్చకు రమ్మనడం హాస్యాస్పదం. దేనికి చర్చకు రావాలో సీఎం రేవంత్ స్పష్టం చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. బీజేపీని ఆదరించాలి. బీఆర్ఎస్ పాలనలో శాసన మండలి ప్రాధాన్యత తగ్గింది. ఎన్నికల్లో పసుపు బోర్డు ప్రభావం ఉంటుంది. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. రిజర్వేషన్‌లను స్వాగతిస్తాం. ముస్లింలను బీసీ జాబితాలో చేరిస్తే వ్యతిరేకిస్తాం. బీజేపీ తో బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధాలు లేవు. కాంగ్రెస్‌తో కలిసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. గతంలో అనేక సార్లు బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది. జిల్లా అధ్యక్షుల నియామకాల ప్రక్రియ తర్వాతే రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక" ఉంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. 14 నెలల్లో కాంగ్రెస్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు శాసన మండలి ప్రాధాన్యతను తగ్గించాయి. ప్రజా సమస్యల పోరాటానికి శాసన మండలి వేదిక. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. ముస్లింలను బీసీ లో చేర్చే కుట్ర జరుగుతుంది. దానికి వ్యతిరేకం" అని కిషన్‌రెడ్డి చెప్పారు.

## భావితరం భవితవ్యం ఉజ్వలంగా ఉండాలంటే.. మంచి ఆలోచనలతో ముందడుగు వేయాలి

### ::: స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ప్రపంచ ఆలోచన దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్, రంగారెడ్డి జిల్లా డిగ్రీ ప్రైవేటు కళాశాలల కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ. ఒక్క ఆలోచన జీవితాన్నే మార్చేస్తుంది అనే పదం ఎన్నో సార్లు వినుంటారు. సరికొత్త ఆలోచనలతో ఎందరో శిఖరాగ్రన నిలిచారు. కొందరి ఆలోచనలు సాంకేతిక విప్లవానికి నాంది పలికాయి. కొందరి సామాజిక బాధ్యతలను గుర్తుచేస్తాయి. ఆధునిక కాలంలో యువత మంచి చెడు ఆలోచనలతో ముందుకు సాగాలి అన్నారు చెడు ఆలోచనలతో జీవితాలను నాశనం చేసుకుంటారు. చెడు స్నేహాల మూలంగా విపరీతమైన ఆలోచనలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సైతం పాల్పడుతున్నారు. బంగారు జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు. ఏ పని మొదలుపెట్టిన ఒక్క నిమిషం ఆలోచిస్తే అందులోని మంచి చెడులు గ్రహించవచ్చని అన్నారు. భావితరం భవితవ్యం ఉజ్వలనంగా ఉండాలంటే మంచి ఆలోచనలతో ముందడుగు వేయాల్సిన బాధ్యత అన్ని వర్గాలపైనా ఉంది. వారి మేథాశక్తికి బాల్య దశ నుంచే ఆలోచనలు పుట్టించాలి. పాఠశాల దశలో వైజ్ఞానిక ప్రదర్శనల వైపు వారి ఆలోచనలను మళ్లించాలి. యువత ఆలోచనల్లోనూ సామాజిక బాధ్యత గుర్తు వచ్చేలా చేయాలి.అది విద్య, వైద్యం, ఆరోగ్యం ఏదైనా సరే అన్నారు స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 22:జర్నలిస్టుల సంక్షేమం వారికి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం శనివారం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి పరిచయం చేశారు.ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ప్రజల సమస్యలపై ప్రతినిత్యం స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేసే జర్నలిజం గౌరవప్రదమైన వృత్తి అన్నారు.దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇవ్వటం పట్ల కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి యాటరాజు,ప్రతినిధులు బెలిదే అశోక్,ఎంపల్లి పద్మా రెడ్డి, గుమ్మడి హరిప్రసాద్,శ్రీనివాసరావు,జి.రోజా రాణి, వెంకటాపురం రవి,డి.శ్రీనివాస రావు,గంగి కృష్ణ,వి.రామచంద్ర మూర్తి,ఎన్.నరేష్ నాయి,సురేష్ సాగర్,సింగం రాజు,శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి,మమత తదితరులు పాల్గొన్నారు.



## అలరించినా వారాంతపూ సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం తిల్లాన ఆర్ట్స్ అకాడమీ నాట్య గురువులు శ్రీమతి మాధవి మారెళ్లపూడి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి కౌతం, జతిస్వరం, ఇందరికి భయము ఇచ్చు చేయి, మల్లారి, తిల్లాన,మొదలైన అంశాలను కళాకారులూ ఆరాధ్య, స్వర, వీరింద, దియా, శ్రీనిక,లోషిత, వేదశి, ఇషితా, సన్నిధి, సహస్ర మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి.

### మొహమ్మద్ ము జాహిద్ నివాళి.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 2 భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణం లోని యునైటెడ్ ముస్లిం మైనారిటీ ఆఫీస్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్. మౌలానా ఆజాద్ కు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ముజాహిద్ “మౌలానా ఆజాద్ విద్య, సమానత్వం, జాతీయ ఐక్యత కోసం పాటుపడ్డ గొప్ప నాయకుడు. ఆయన చూపిన మార్గం అనుసరిస్తేనే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యం. ప్రత్యేకంగా మైనారిటీలకు విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడం అవసరం,” అని తెలిపారు.ఇదే సందర్భంలో, విద్యాపరంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీల కోసం ప్రత్యేక విద్యా అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు కొనసాగించేందుకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం ప్రాపర్టీ ట్యాక్స్ స్పెషల్ ప్రోగ్రాం

చందానగర్ వార్త మిర్రర్ :ఆస్తి పన్నుల సమస్యల పరిష్కారం కోసం, ప్రజల అనుమానాలను నివృత్తి కోసం ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది జీహెచ్ఎంసీ.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 22 నుండి మార్చి 29 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి. మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డీసీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో ఆస్తి పన్ను సమస్యలు, పునఃసమీక్ష అభ్యర్థనలు, ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా చెల్లింపుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరి చేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్మెంట్) సంబంధిత విషయాలు, ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమం ఫిబ్రవరి 22న, మార్చి 01, 8, 15, 22, 29 తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని, ఆస్తిపన్ను కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్న వారు చందానగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో పైన పేర్కొన్న తేదీల్లో నిర్వహించే ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు తమకు సంబంధించిన ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ల బకాయిలు చెల్లించి హైదరాబాద్ నగర్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం వైద్యులుగా గుర్తించాలని తెలంగాణ సంజీవని సంక్షేమ సంఘం విజ్ఞప్తి

### ఎల్బీనగర్ అంబేద్కర్, శ్రీకాంత్ చారి విగ్రహాల వద్ద ఎమ్మెల్సీ కోదండరాం చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఆర్ఎంపీ వైద్యులు



ఎల్బీనగర్, 22 ఫిబ్రవరి:తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రజల కోసం అనునిత్యం వారి ఆరోగ్య పరిస్థితులను ప్రాథమిక వైద్యంతోనే ఆర్ఎంపీలు మేలు చేస్తున్నామని, వారిని రాష్ట్ర ప్రభుత్వం వైద్యులుగా గుర్తింపు పొందే విధంగా వారికి శిక్షణలో ఇచ్చి సర్టిఫికెట్లు అందించాలని తెలంగాణ సంజీవని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, చైర్మన్ మద్దూరి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. శనివారం ఎల్బీనగర్ లోని అంబేద్కర్, శ్రీకాంత్ చారి విగ్రహాల వద్ద తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం చిత్రపటానికి సంజీవని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స చేయడానికి గత నాగరికత నుంచి వస్తున్న ఆనవాయితీగా మేము ప్రాథమిక చికిత్స ప్రజలకు అందిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య చదివిన జూడాల డాక్టర్లు వారికున్న నైపుణ్యతను బట్టి ప్రజలకు చికిత్స అందించే బాధ్యత వారికి ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఎంబీబీఎస్ డాక్టర్లు లేనప్పటికీ ఆర్ఎంపీలు, పీఎంపీలు వారి సహకారంతోనే ప్రాథమిక చికిత్స చేస్తున్నామని గుర్తు చేశారు. జూడాల డాక్టర్లు ఆర్ఎంపీలపై దురుద్దేశం కాకుండా మంచి మనసుతో చూడాలని, ప్రాథమిక చికిత్స అనంతరం రోగులకు వారి సహకారంతోనే కార్పొరేట్ హాస్పిటల్ సేవలు అందించే విధంగా మా సహకారం ఉంటుందని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 1000 గంటలు శిక్షణ అనంతరం మాకు సర్టిఫికెట్లు అందించి వైద్యులుగా గుర్తిస్తామని ప్రభుత్వం జీవోలు విడుదల చేస్తామని తెలిపారు. మాకు జూడాల డాక్టర్లపై స్వార్ధాలు మాకు లేవని, మేము చిన్న చిన్న వైద్యం చేసుకొని మా జీవనాన్ని గడుపుతున్నామని చెప్పారు. 10, 20 రూపాయల వైద్యంతో మా కుటుంబాలను పోషిస్తున్నామని, మా పొట్టపై వైద్యం పేరుతో ఉపాధి లేకుండా చేయరాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 70 వేల మంది ఆర్ఎంపీలు పిఎంపీలుగా వైద్యాన్ని కొనసాగిస్తున్నామని, ఏ ప్రభుత్వం మాకు జీతభత్యాలు ఇవ్వలేదని, మా చిన్న చిన్న వైద్యంతోనే ప్రాథమిక చికిత్స అందిస్తూ మా జీవితాన్ని గడిపావని పేర్కొన్నారు. గత వారంలో ఇందిరా పార్క్ వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం గ్రామీణ వైద్యులను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరగా అతని దిష్టిబొమ్మని చూడాల డాక్టర్లు దగ్ధం చేయడం చాలా బాధాకరమైన విషయం అని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం మాకు వైద్య పరంగా శిక్షణలో అందించి గ్రామీణ వైద్యులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంజీవని సంక్షేమ సంఘం నాయకులు సిహెచ్. శ్రీనివాస్, శ్రీహరి, మురళి, వెంకటేష్, జలంధచారి, రమేష్ బాబు, వీకే మూర్తి, ఎన్ ఎం చారి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు ఉద్యమించాలి

### వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపు




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...కేంద్ర బడ్జెట్ రైతులను, పేదలను, కార్మికులను నిండా ముంచిన బడ్జెటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు.శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో సీఐటీయూ రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2025 ,26 సంవత్సరం కు గాను పెట్టిన కేంద్ర బడ్జెట్లో రైతులను వ్యవసాయ కార్మికులను అసంఘటిత కార్మికులకు మొండి చెయ్యి చూపిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ గ్రామీణ రైతు కార్మికులను ముంచే పద్ధతుల్లో నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్ ఉందని వారు తెలిపారు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని వారు విమర్శించారు. గత బడ్జెట్లో కేటాయించిన కేటాయింపు తప్ప అదనంగా పెంచలేదు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు అందుకని పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలి. అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదు, అంటే ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమైతుంది, భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అర్థం అవుతున్నద అన్నారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థమైతుంది. అంతేకాదు హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్న. ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి బిజెపి ఎంపీ ఏం చేస్తున్నారో..? ఆత్మ విమర్శ చేసుకోవాలి, మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రధాన మంత్రి ని, నిర్మల సీతారామన్ ని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉన్నదని విమర్శించారు. విద్యా వైద్యాన్ని విస్మరించారు. ఈ బడ్జెట్ బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉంది. ఎందుకంటే బీహార్, ఆంధ్రప్రదేశ్ మద్దతుతోనే నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. కనుక ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన, కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య, రైతు సంఘం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, సిఐటియు నాయకులు డబ్బికారు మల్లేష్, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు దండం పల్లి సరోజ, కంబాలపల్లి ఆనందు, కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# వరంగల్-నల్గొండ-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు పెరుగుతున్న మద్దతు

### ఆల్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కీలక ప్రకటన

### వందశాతం గెలుస్తా.. ఉపాధ్యాయులు, అధ్యాపకులే భరోసా ఇస్తున్నారు - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్

### సంపూర్ణ మద్దతు తెలిపిన టీజీఏఆర్ఐఈఏ

### సుందర్ రాజ్ యాదవ్ కు మద్దతునిస్తూ ఉమ్మడి ప్రకటన చేసిన ఆల్ రెసిడెన్షియల్ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు




హనుమకొండ, ఫిబ్రవరి 22( వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వారి అభిమానం, మాటలు వింటుంటే గెలుపుపై వంద శాతం ధీమా వచ్చింది.. దమ్మున్న లీడర్ వచ్చిండని, ఇన్నాళ్లు ఎవరెవరి కోసమో పని చేశామని, ఇప్పుడు మా కోసం కొట్లాడే మీ కోసం తప్పకుండా పని చేస్తామని , కడుపులో పెట్టుకొని గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏస్. సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) ఆయనకు సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ మేరకు ఎస్బిహెచ్ కాలనీలోని సుందర్ రాజ్ యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మూడు జిల్లాల్లో చేస్తున్న తన ప్రచారానికి ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు.మా సమస్యలపై కొట్లాడేందుకు అడుగు వేసిన మీరు.. మండలికి వెళ్లాల్సిందేనని చెబుతున్నారన్నారు. విద్యావ్యవస్థ ఇబ్బందుల్లో ఉందని, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. గురుకుల్లో పని చేసే అధ్యాపకులకు 010 అకౌంట్ ద్వారా వేతనాలు వచ్చేలా చూస్తానని తెలిపారు. టీచర్ల ఇతర పనులతో సతమతమవుతున్నారని, వారు ప్రశాంతంగా విద్య చెప్పేలా వారి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. గురుకులాల్లో నెలకొన్న అన్ని సమస్యలు నెరవేరుస్తానని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడుతానని, మెరుగైన పెన్షన్ స్కీం వచ్చేలా పోరాడుతానని చెప్పారు. భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం :టీజీఏఆర్ఐఈఏ అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏస్.సుందర్ రాజ్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు తమ టీజీఏఆర్ఐఈఏ తరుఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. సుందర్ రాజ్ యాదవ్ మండలిలో ఉండే తామే ఉన్నట్లుగా భావిస్తామని, ఆయన పని తీరుపై మాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. గతంలో తాము ఉపాధ్యాయ సంఘాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన వారికి మద్దతు ఇచ్చామని, వారు గెలిచిన అనంతరం తమ సమస్యలపై ఏన్నాడూ నోరు మెదపలేదన్నారు. విద్యావేత్త, స్కూళ్ల అధినేత అయిన సుందర్ రాజ్ యాదవ్ తమ సమస్యలపై నిక్కచ్చిగా కొట్లాడుతారనే నమ్మకంతో ఆయనకు రానున్న ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని, ఇది రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అందరి మాట అని చెప్పారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, గురుకులాల టీచర్లు పని ఒత్తిడి, వేతనాలు సరిగాలేక సతమతమవుతున్నారని, వీటి పరిష్కారానికి మండలిలో కొట్లాడే నాయకుడిగా సుందర్ రాజ్ యాదవ్ ను పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో (టీజీఏఆర్ఐఈఏ) ప్రధాన కార్యదర్శి ఎస్. గణేష్, ఆనంద్, షైన్ కుమార్ యాదవ్, పలు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు సాధించిన వారందరికీ అభినందనలు

### - ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైన మహిళలు

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్, ఎడవెల్లి గ్రామాలకు చెందిన మహిళలు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరు కావడం జరిగింది.ఈ ఇంటర్వ్యూ ద్వారా మొత్తంగా 23 మంది మహిళలు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని వీరు రెండు రోజుల్లో ఉద్యోగంలో చేరి విధులకు హాజరవుతారని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారుఈ సందర్బంగా.ఉద్యోగాలకు ఎంపికైన మహిళలు మాట్లాడుతూనియోజకవ్గంలోని మహిళలకు మంచి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ,వారి కుటుంబాలకు భరోసానిస్తున్న టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోచుక్కపూర్ గ్రామం ప్రజాప్రతినిధులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో
## కాంగ్రెస్ తోనే ప్రజలకు సామాజిక న్యాయం: కె ఎల్ ఆర్

### బీజేపీ, బీఆర్ఎస్ లకు తెలంగాణలో మనుగడ లేదు

### సిరిగిరిపురం గ్రామం నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :22 ..
తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మనుగడ లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు కేఎల్ఆర్.సామాజిక న్యాయం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తుందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగు లేని శక్తిగా మారిందని బీఆర్ఎస్, బీజేపీకి నాయకత్వ లేమి ఉందన్నారు. ఎవరొచ్చినా పార్టీలోకి ఆహ్వానిస్తామని భవిష్యత్ లో మరిన్ని చేరికలు ఉంటాయని కేఎల్ఆర్ అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వెంకటేష్, పవన్, సురేష్, హరీష్, పరమేశ్, మల్లేష్, యాదయ్య, శ్రీశైలం, రఘుపతి, రాజు, ఇంద్రకంటినరసింహ, రావుల సోమేష్, గండికోట శ్రీను, వెంకటేశ్, కొమురయ్య పాల్గొన్నారు.



## వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి
## లేకుండా చూసుకోవాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :22 ..
మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో కమిషనర్ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు జరుగుతున్న పనులన్నీ కూడా సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా రాబోయేది వేసవికాలం అని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు, ఆర్ఐ మల్లేష్ మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కుమలబార్ గోల్డ్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం

కల్వకుర్తి ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రామిరెడ్డి అద్యక్షతన కళాశాల వార్షికోత్సవం (ఫేర్ వెల్ పార్టీ) మరియు మలబార్ గోల్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగాపొల్యూషన్ బోర్డు స్టేట్ మెంబర్ బాలాజీ సింగ్ ఠాకూర్,జిల్లా నోడల్ ఆఫీసర్వెంకటరమణ నాంపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎర్రబైరు సురేందర్ రెడ్డి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్మలబార్ గోల్డ్ ట్రస్టుకొండాపూర్ బ్రాంచ్ హెడ్స్ నబీల్ అజిత్ కుమార్,హాజరు కావడం జరుగుతుంది. ఈ సమావేశంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూజూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థినీల చదువును ప్రోత్సహించేందుకు 13 లక్షల రూపాయల చెక్కులుపంపిణీ చేయడం హర్షించదగిన విషయమనిఉమ్మడి పాలమూరు జిల్లాలో మాన కళాశాలకే ఈ అవకాశం రావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## జియోలాజికల్ సర్వే ఆఫ్
## ఇండియా ఎంప్లాయీస్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ఎల్బీనగర్, 22 ఫిబ్రవరి: ఎల్బీనగర్ నాగోల్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) ఎంప్లాయీస్ అసోసియేషన్ 25వ ప్రాంతీయ సమావేశం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ 2025-2027 సంవత్సరపు రెండేళ్ల కాలపరిమితితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ చైర్మన్ గా కె.అనిల్ కుమార్, వైస్ చైర్మన్ లుగా బి. శ్రీనివాసరావు, ఎం.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా జె.సాయిబాబా, సహాయ కార్యదర్శిగా టి.నితేష్ సింగ్, ఆర్థిక కార్యదర్శిగా ఎ.మాధవరావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ జగదీష్, తులసీ బాయి, భవాని, కె.సతీష్ కుమార్, అక్బర్ ఖాన్, శంకర్ సింగ్, అమీర్ ఖాన్ ఎన్నికైనట్లు నూతన కమిటీ చైర్మన్ కె.అనిల్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను జీఎస్ఐ ఏడీజీ సూరజ్ దోమజీ ఫతభాజే, ఇతర ప్రముఖులు ఈ సమావేశానికి హాజరై కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో 16 నెలలుగా పూర్తిగా అభివృద్ధికి దూరమైన గ్రేటర్ హైదరాబాద్

### ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవుతామని చెప్పిన నాయకుడు ఎల్బినగర్ అభివృద్ధి కోసం చేసింది ఏమిటి..?

### ఆరోపించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్,22 ఫిబ్రవరి: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 16 నెలలుగా హైదరాబాద్ నగరం పూర్తిగా అభివృద్ధికి దూరమైందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆరోపించారు.ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్, సాహెబ్ నగర్ క్రాంతి యువజన సంఘం వద్ద దాదాపు రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన డ్రైనేజీ పనులకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్రానికి ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి అవుతున్నానని చెప్పుకున్న కాంగ్రెస్ నాయకుడు ఎల్బీనగర్ చేసిన అభి వృద్ధి ఏమిటని ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆటంకం లేకుండా అధికారులతో నిత్యం ఫోన్లో మాట్లాడి పనులను ముందుకు నడిపించానని తెలిపారు. 118 జీఓ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ భారస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, అనిల్ చౌదరి, మాధవరం నర్సింహరావు, సుమన్ గౌడ్, నక్క వెంకట్ స్వామి, ముద్దగౌని సతీష్ గౌడ్, మల్లేష్ గౌడ్ , పారంద జగ్ మోహన్, శివ శంకర్, సతీష్ చౌదరి, అర్జున్ గౌడ్, మనోజ్, గౌరిశెట్టి, కొంగరి నరేష్, యంజాల బిక్షపతి, గంగం రాజు, పారంద స్వామి, కాజా శ్రీనివాస్, కృష్ణ , గడ్డం రాజు గౌడ్ , బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి, మధు, నరేందర్ గౌడ్, బొల్ల శ్రీకాంత్, కుంచాల రాంబాబు, ప్రకాష్, అమర్థ్య,యాదగిరి రాజు, సురేష్, శేఖర్,పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, సాహెబు నగర్ గ్రామ వాసులు కొంగర రమేష్, కొంగర బిక్షపతి, కొంగర మారయ్య ,పారంద నర్సింహా, పారంద లక్ష్మయ్య , పారంద పెద్ద కృష్ణ , పారంద సుధాకర్ , కొంగర జంగయ్య, కొంగర భాస్కర్, పారంద బాలకృష్ణ , కొంగర బాలకృష్ణ,కొంగర వెంకటేష్ , కొంగర కృష్ణ, కొంగర శ్రీకాంత్, పారంద సుధాకర్ మరియు సాహెబ్ నగర్ యువకులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్:సిపిఎం

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 22: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు వ్యతిరేకంగా,కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య విమర్శించారు.శనివారం కాప్రా సర్కిల్ లోని సౌత్ కమలానగర్ సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ - కార్మికులపై ప్రభావం సెమినార్ నిర్వహించారు.సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో బలిసిన పెట్టుబడిదారాలను భరింత పెంచేలా బడ్జెట్ ఉంది అని,కార్మికుల గురించి బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన లేకుండా పోయింది అని అన్నారు. దేశంలో కార్మికులకు పెరిగిన ధరల ను దృష్టిలో పెట్టుకోని కనీస వేతనం రోజుకు కనీసం 600 రూపాయలు కేటాయింపులు చేయాలని సీఐటీయూ గా పోరాటలు చేస్తుంటే,కనీస వేతనం రోజుకు 172 రూపాయలు ఉంటే చాలు అని బీజేపీ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. దేశంలో కార్మికుల మీద ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతుందని అన్నారు.కార్మికులకు కొనుగోలు శక్తి ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది అని అన్నారు.దేశంలో ఉచిత విద్య,ఉచిత వైద్యం ఉండాలి అని అన్నారు. కార్పొరేట్ విద్య,వైద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సెమినార్ సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు,జె.వెంకన్న,ఐ.రాజశేఖర్, పి .గణేష్ ,బి. లింగస్వామి,బి.నర్సింగ్ రావు,శ్రీనివాస్, మణికంత, బాలరాజ్, నరసింహ, సంతోష్,శ్రీనివాస్ నాయక్, ఆర్.శ్రీనివాస్ వివిధ పరిశ్రమలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.






## పట్టభద్రుల చూపు బిజెపి వైపు

### విద్య, ఉపాధి, సంక్షేమానికి భారతీయ జనతా పార్టీ మొదటి ప్రాధాన్యత

### అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 22
ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా శనివారం రోజు జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ కేంద్రంలో మీడియా సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గం ఇంచార్జ్ డా.భోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ...అబద్ధపు హామీలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకి ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైనందున ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్, ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన శ్రీ మల్కా కొమురయ్య కి మరియు చిన్నమైల్ అంజిరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించవలసిందిగా పట్టభద్రులను మరియు ఉపాధ్యాయులను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, కుర్మా మల్లారెడ్డి, మచ్చ నారాయణ, గోపాల్ జి.రాజారెడ్డి, సమల్ల సతీష్, బన్న సంజీవ్, కున్నారపు భూమేష్, సింగం సతీష్, కడార్ల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత అంబులెన్స్ సేవలు మరువలేనివి

### జక్క నాగభూషణ్ ని పరామర్శించిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 22(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కా నాగభూషణ్ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో హస్తినాపూర్ నవీన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వారిని హాస్పిటల్లో పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి అనంతరం నాగభూషణాన్ మాట్లాడుతూ నీవు గ్రామానికి ఏర్పాటుచేసిన ఉచిత అంబులెన్స్ సరైన సమయంలో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ చేర్పించి నందున నేను ఈ స్థాయిలో ఉన్నాను అని కుటుంబసభ్యులు నాగభూషన్ అన్నారు అనంతరం ఉప్పల లింగస్వామికిప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్న యాదగిరి పాల్గొన్నారు.




## కిన్నెర హరికృష్ణపై అసత్య ఆరోపణలను సహించేది లేదు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్ మాదిగ

చందంపేట ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ ::
చందంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి నాగేష్ మాదిగ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పై వస్తున్న అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండించడం జరిగింది. చందంపేట మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పల్లె ప్రకృతి వనంలో పనిచేసే కూలీల నిధులను కిన్నెర ఫౌండేషన్ లో ఖాతా తీసి అందులో జమ చేసుకొని ఆ నిధులను నిర్వీర్యం చేశారని చందంపేట మండలంలోని కొంతమంది దుష్టశక్తులు కిన్నెర హరికృష్ణపై అవినీతి ఆరోపణలు మోపడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో దళితుడైన కిన్నెర హరికృష్ణ ఎదుగుదలను చూసి కొంతమంది కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆయనపై అవినీతి ఆరోపణలు మోపడం సరైనది కాదు అని అన్నారు. దళిత రాజకీయ నాయకులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని హెచ్చరించారు. ఒక మాదిగ బిడ్డ ఎమ్మెల్యే బాలు నాయక్ తో ఉండడం కొంతమంది రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై వివిధ మాదిగ సంఘాల నాయకులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ్రపల్లి నాగేష్ మాదిగ,మాతంగి ఆంజనేయులు మాదిగ. పగిడిమర్రి రవీందర్ కొండపల్లి ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరిలో ఘనంగా బిఆర్ఎస్
## నేత చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### తన చిత్రపటాన్ని బహుకరించిన-బిఆర్ఎస్ నేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్ని, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చింతల వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనగాం పాండు, సురపల్లి రమేష్ ఓం ప్రకాష్ గౌడ్, బాత్కఅశోక్ యాదవ్ మాట్లాడుతూ చింతల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ కోసం, ప్రజల కోసం, తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం అనుక్షణం పనిచేస్తారని. రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు,పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# మోడీ కాలంలో కార్పొరేట్ సంస్థలకు రాయితీలు పెరిగాయి

## సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు: బొంతల చంద్రారెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22 : నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు ప్రాయోద్యులు పెరిగాయని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు.అమరజీవి కందాల రంగారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం రెడ్డి బావి గ్రామంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి రైతాంగ సంక్షేమాన్ని నిరాకరిస్తుందని,బడ్జెట్లో 16 కోట్ల మంది రైతాంగానికి 14 కోట్ల బ్యాంక్ బాకీలు ఉంటే ఇప్పటివరకు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం 43 పెద్ద కార్పోరేట్ సంస్థల యొక్క బ్రాంచీల అప్పులు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని వారు అన్నారు. ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించారని, వ్యవసాయ ఉపకరణాల రేట్లు పెంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెస్ పి చట్టాన్ని చట్టబద్ధం చేస్తానని రాతపూర్వక హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ అని వారు విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విధానాన్ని బలపరిచే బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయని ఎడల పోటీ చేయడానికి అర్హత లేదని చట్టాన్ని ఎందుకు తీసుకురారని వారు ప్రశ్నించారు. కృష్ణా జలాలు తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన నీటిని రాకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏకపక్షంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వారు ఎద్దేవ చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల హక్కులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని కృష్ణ గోదావరి బేసిన్ లో లభ్యం అయ్యే గ్యాస్ను న్యాయంగా ఉమ్మడి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వకుండా వారికి అనుకూలమైన రాష్ట్రాలకు మళ్ళించడం దారుణమని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నెలకొన్న అనేక స్థానిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం భవిష్యత్తులో సిపిఎం తీసుకోబోయే ప్రజా పోరాటాలను నిర్మిస్తూ ఈనెల 25వ తేదీన వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, రాగిరి కిష్టయ్య, గోశిక కరుణాకర్, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేలు, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మమ్మ, నందగిరి వసంత, రోడ్డ సోని, కొంతం సుశీల, జక్కిడి రామిరెడ్డి, బోదాసు వెంకటేష్, శాఖ కార్యదర్శి జంగయ్య, మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి, రత్నం శ్రీకాంత్, గుండ్ల మహేష్, కొంతం శ్రీనివాసరెడ్డి, జక్కిడి రమణారెడ్డి, భీమగోని బాలరాజు,తదితరులు పాల్గొన్నారు..

# నోరు అదుపులో పెట్టుకో కేసిఆర్, జగదీష్ ఖబర్దార్

## పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 22:- (వార్త మిర్రర్) : బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోండి ఖబర్దార్ అని టీడీపీ నాయకులు, వేములపల్లి పిఎస్సిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ హెచ్చరించారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై టీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జగదీశ్వర్ రెడ్డి స్థాయికి మించి విమర్శించడం తగదన్నారు అదేవిధంగా జగన్ తో అంటగాగి ఈరోజు టిడిపిని అధినాయకుని చూసి రాజకీయంగా భయపడుతూ విమర్శించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారన్నారు. ఈరోజు టిఆర్ఎస్ పార్టీ తన అస్తిత్వాన్ని కోల్పోతుందని, తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణకు భయపడుతూ చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని, ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తెలుగుదేశం పార్టీ, అధినాయకుని విమర్శించడం మానుకోకుంటే వారి మనుగడ కూడా ప్రశ్నార్థకం అవుతుందన్నారు. భవిష్యత్తులో కూడా గత ఎన్నికల్లో ఏదైతే ఫలితాలు వచ్చాయో మళ్లీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికొస్తే అవే ఫలితాలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు. కృష్ణా జిల్లాలో గోదావరి జలాలను తెలంగాణ ప్రజలకు అందించకుండా స్వార్ధ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రజల ఆర్థిక వెనుకబాటు తనానికి కారణం కేసీఆర్ ఈరోజు తెలంగాణలో 10 సంవత్సరాల పరిపాలించిన తర్వాత కూడా సెంటిమెంట్ ని రెచ్చగొడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం శాసనసభ్యుడుగా కూడా కెసిఆర్ పనికిరాడు, నిజంగా ప్రజల పట్ల మమకారం ఉంటే జగదీశ్ రెడ్డి, కేసీఆర్ లు రాజీనామా చేసి మళ్లీ ప్రజల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఆధ్యాపక గొంతుకగా మరోసారి అవకాశం ఇవ్వండి

## విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి




మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:-( వార్త మిర్రర్) : నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థి మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఓటును అభ్యర్థించారు .అనంతరం యూటీఎఫ్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరిగే పోలింగ్లో సీరియల్ నెంబర్ నాలుగులో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. 30% ఫిట్మెంటుతో పిఆర్సి సాధనలో కృషి ఉందని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ పిఆర్సి ప్రకారం 30 శాతం వేతనాలు పెంచడానికి ప్రత్యేకంగా కృషి చేసినట్లు తెలిపారు. ప్రమోషన్స్ కు టెట్ సమస్య ప్రధాన అడ్డంకిగా ఉన్న స్థితిలో ఢిల్లీకి వెళ్లి ఎన్సిటిఈ చైర్మన్, సెక్రటరీ తో మాట్లాడి పరిష్కరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడటం వల్లనే బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ వేగంగా పూర్తి చేశామని, గిరిజన సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేయించానని తెలిపారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 2020 పిఆర్సి, సెలవులు మంజూరు, బదిలీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని ఐదు రకాల గురుకులాలలో బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ జారీ చేయించి పూర్తి చేయించినట్లు తెలిపారు కేజీబీవీ ఉపాధిలకు రెండుసార్లు జీతం పెంపు, మూడు సార్లు బదిలీలు ఎండాకాలం జీతం, ఆటో రెన్యువల్ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధించడంలో ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్స్ బదిలీలు కాంటాక్ట్ లెక్చర్ల సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించినట్లు తెలిపారు. సిబిఎస్ రద్దు కొరకు శాసనమండలిలో మాట్లాడానని బయట కూడా అనేక పోరాటాలు చేశానని చెప్పారు. 2023 డీఎస్సీ ఉపాధ్యాయులతో సహా సెప్టెంబర్ 2004 నుండి ఉద్యోగాల్లోకి వచ్చిన ఉపాధ్యాయుల అధ్యాపకులు, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయించి ఒపీఎస్ అమలు చేయలా కృషి చేస్తానన్నారు. మండల, ఉప విద్యాధికారులు డైట్, జూనియర్ లెక్చరర్ పోస్టులలో ప్రమోషన్స్ అమలు చేయించాలని, ఐదు రకాల గురుకులాల సమయం మార్పిడి, హెల్త్ కార్డులు, డిప్యూటీ వార్డెన్ పోస్టుల మంజూరి, 0 1 0 ద్వారా జీతాల చెల్లింపు సమస్యను పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుకు 010 ద్వారా జీతాలు, హెల్త్ కార్డులు, ప్రమోషన్స్ ఇప్పించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే, కేర్ టేకర్ పోస్టు మంజూరి, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత సాధించాలని కోరారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్ పీఈడి పోస్టుల అప్ గ్రేడేషన్, సిఆర్టి లకు మినిమం బేసిక్ పే, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలన్నారు. జూనియర్ కళాశాలకు నిర్వహణ గ్రాంట్ మంజూరి ఇతర సమస్యల పరిష్కారానికి శాసనమండలు పోరాడుతారన్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఏడవ కేంద్ర ప్రభుత్వ పిఆర్సి ఏరియాస్ ఇప్పించుటకు, యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల రెగ్యులర్ చేయుటకు గ్రాండ్ పెరుగుదల, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చుటకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అధ్యాపకులకు పిఎఫ్ అమలు, హెల్త్ స్కీము రిటైర్మెంట్ సందర్భంలో ఎక్స్గ్రేషియా చెల్లింపు, అర్హులైన వారికి ప్రభుత్వ గృహ నిర్మాణంలో అవకాశం కల్పించేందుకు తమ వంతు పాత్ర పోషిస్తాన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగమణి , జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి , సీనియర్ నాయకులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ. కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు మోర్తల శ్రీనివాస రెడ్డి ,చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, దాసరి ప్రభాకర్ వేములపల్లి అధ్యక్ష కార్యదర్శులు బైరం బాలరాజు, మాలోతు నాగేష్ నాయక్, మిర్యాలగూడ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు కోడి రెక్క జయరాజు, సాజిద్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి పులి సత్యనారాయణ, సీనియర్ నాయకులు డి వెంకట్ రెడ్డి, దామరచర్ల అధ్యక్ష కార్యదర్శులు భూక్య శ్రీనివాసరావు, చెల్క పల్లి శ్యామ్ కుమార్ ,నిడమనూరు ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అంజయ్య, త్రిపురారం అధ్యక్షులు కట్ల మధుసూదన్ పాల్గొన్నారు.






# ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు

మిర్యాలగూడ , ఫిబ్రవరి 22:- (వార్త మిర్రర్) : నల్లగొండ జిల్లా జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డిఆర్ఎఫ్) రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డిఆర్ఎఫ్) ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో 10 నుండి 21 వరకు 12 రోజుల్లో 100 మందికి ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. 12 రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ అధికారులు, జిల్లా అగ్నిమాపక, అటవీ, వైద్య, రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మృత్య శాఖ, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు శిక్షణ ఇచారు. శిక్షణలో మంటలు, వరదలు, భూకంపాలు మొదలు విపత్తులు నిర్వహణ, ప్రతిస్పందన తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్షించడం, ప్రథమశికిత్స చేయడం వివిధ శాఖలతో సమన్వయం చేసుకోవడం మొదలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. శిక్షణ లో భాగంగా రెండు రోజులు రెండు గ్రూపులలో (నాలుగు గ్రామాలు) కనగల్, పర్వతగిరి, మునుగోడు, పులిపలుపుల గ్రామాల సందర్శన చేసారు. పానగలు ఉదయ సముద్రంలో ఫైర్, మత్స్య శాఖ ఆధ్వర్యంలో చెరువుల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, ప్రయోగాత్మకంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణతో పాటు ఆపదమిత్ర వాలంటీర్లు అందరికీ ప్రతిరోజు హార్ట్ఫుల్ నెస్ మెడిటేషన్ పై శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమం జిల్లాలో జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆపదమిత్ర నోడల్ అధికారి వై. శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాంతీయ శిక్షణ మేనేజర్, డాక్టర్ ఎంసీఆర్, హెచ్ఆర్డిఐటి పి.వెంకటేశ్వర్లు శిక్షణ సమన్వయకర్తగా నిర్వహించారు. శిక్షణ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు అందరికీ ఐడి కార్డులు, సర్టిఫికెట్లు డిఆర్డిఓ బహుకరించారు. డిఆర్డిఏ డిపిఎం మోహన్రెడ్డి, ఏపిఎ%శీ% ప్రభాకర్, డిపి ట్రైనర్ విష్ణువర్ధన్, జయ, వెంకన్న, జెఆర్పిలు పాల్గొన్నారు.



# గృహప్రవేశానికి హాజరైన ఎంపీ అరవింద్

వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజకవర్గం పర్యటనలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి కార్యకర్త లవంగ శివ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ అరవింద్ ను పసుపు కొమ్ముల మాలతో సన్మానించి, మండలంలోని పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.వీరితో పాటు వచ్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి కుమార్తె అశ్విత రెడ్డి పట్టభద్రులందరూ బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరారు. వారితోపాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి , అశ్విత రెడ్డి , మల్లికార్జున్ రెడ్డి, రాజు ,లక్ష్మి, సతీష్, ప్రశాంత్, దివాకర్, రాజేందర్,బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ఫిబ్రవరి 22:-( వార్త మిర్రర్) : నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం జిలకరకుంట తండాలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ డిసిసి అధ్యక్షులు కె.శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డి.స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, గ్రామస్థులతో కలసి సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



# శ్రీ గంగా భవానీశ్వర విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ : డిండి మండలం గోన బోయినపల్లి గ్రామంలో శనివారం నాడు శ్రీ గంగా భవానీశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. అనంతరం శ్రీ గంగాభవానిశ్వర విగ్రహ ప్రతిష్ట లో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గంగపుత్రులకు కులదైవంగా కొలిచే గంగాభవాని ఈశ్వర దేవాలయం గ్రామంలో నిర్మించడం శుభసూచికమని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు దైవచింతన తో ఉండాలని దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. గంగపుత్రులు కృష్ణా దైవంగా కొలిచే గంగా భవానీశ్వర ఆశీస్సులు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ గ్రామ గంగపుత్ర సంఘం అధ్యక్షులు కొప్పు బాలకృష్ణ పళ్ళ కొండల్ గడిగ నాగరాజు అంబటి లక్ష్మణ్ కొప్పు బాలయ్య నాగరాజు అంబటి అర్జున్ గడిగ నరహరి అంబటి రాముడు గడిగా బాలింగి అంబటి మోహన్ గ్రామ గంగపుత్ర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారు లారీ ఢీ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 : కారు లారీ ఢీకొన్న ప్రమాదంలో ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు స్వల్ప గాయాలయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి యాదగిరి శేఖర్ రావ్ నిజామాబాద్ వెళ్లి ప్రచారం ముగించుకొని వెళుతున్న క్రమంలో కోరుట్ల పట్టణ కృష్ణ మందిరం వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యాదగిరి శేఖర్ రావ్ కు చేతికి స్వల్ప గాయాలు కాగా అతను ప్రయాణిస్తున్న కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది.

